నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం 12 జూన్ 2024 పేజీలు 8


# ప్రాథమిక పాఠశాలలో... బాడిబాట
# పరిశీలించిన కలెక్టర్




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; కోనాపూర్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీ నుండి 19 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . బడి ఈడు పిల్లలను, బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా, బడి బాట కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు.

వివరాలు 2లో

## సర్వసభ్య సమావేశంలో...
# పాల్గొన్న ఎమ్మెల్యే


బుధవారం 12 జూన్ 2024




నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిషత్ లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి నిబద్ధత తో పని చేయాలని ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు రాకూడదని అన్నారు 5 సంవత్సరలు పూర్తి చేసుకున్న ఎంపీటీసీ లకు అభినందలని అన్నారు వ్యవసాయం కొనుగోలు కేంద్రాల్లో చాలా అవకతవకలు నా దృష్టి కి వచ్చాయి జేసీ ఒక ఏ ఈ ఓ ని సస్పెండ్ కూడా చేసారు కొంత మంది అధికారుల పాత్ర ఉందని మొన్న జరిగిన వాటిపై క్రాస్ వెరిఫికేషన్ చేయిస్తా ఎలాంటి అవకతవకలు కనపడ్డ స్ట్రిక్ట్ యాక్షన్ తీయకుంటున్నానని అన్నారు తిండి పెట్టె రైతు ని మోసం చేయడం మహా పాపం అని అన్నారు దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని అన్నారు ఉపాధి హామీ పనులలో కూలీలా హాజరు కూలి డబ్బుల విషయంబుమరియు లేబర్ కార్డ్ లేని వాళ్ళు పని చేయడం వంటివి చాలా జరుగుతున్నాయి వాటి ని సరి చేసుకోవాలి మరియు మొక్కల పెంపకం వాటి పై రాయితీ లా గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించాలని ఆదేశించారు విద్యుత్ శాఖ జీరో బిల్లుల చాలా మందికి అవలేదని దానిపై దృష్టి పెట్టాలని అన్నారు విద్యుత్ సిబ్బంది సరిగా పనిచేయడం లేదు మీ సిబ్బంది తో ఒక రివ్యూ మీటింగ్ పెడతా నాని జనాలు చాలా ఇబ్బంది పడుతున్నారు కాంట్రాక్టర్స్ కూడా చాలా అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు ఎస్టిమేషన్ విషయం లో కూడా చాలా అవకతవకలు అవుతున్నాయి డబ్బులు ఇస్తేనే పని తొందరగా అయే పరిస్తుతులు ఉన్నాయి

వివరాలు 2లో

## భారత ఆర్థిక పురోభివృద్ధిలో
# యువతదే కీలకపాత్ర

- తెలంగాణ జార్ఖండ్ గవర్నర్ సిపి టీవీ రాధాకృష్ణన్.
- ఘనంగా తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవం.




వివరాలు 3లో

## ఎన్ని అడ్డంకులు ఎదురైనా
# చదువును ఆపొద్దు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పల్లె నిద్ర లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




వివరాలు 8లో

# ప్రథమిక పాఠశాలలో... బాడిబాట

# పరిశీలించిన కలెక్టర్

మొదటిపేజీ తరువాయి...

ఉపాధ్యాయుల ఇంటింటి సర్వే నిర్వహించి ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లల, తల్లులననే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లుగా , సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలోని కావలసిన మౌలిక వసతులు పనులు గుర్తించి, కమిటీలకు అప్పగించడం జరిగిందన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా 756 పాఠశాలల్లో పనులు గుర్తించడం జరిగిందని, వాటిలో 468 పాఠశాలల్లో పనులు పూర్తి చేయడం జరిగిందని , మిగిలిన పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తమ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లను , విద్యాశాఖాధికారులు , ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు 29 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వపాఠశాలలు, ప్రయివేటుకు పాఠశాలల కు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని , ఈ పనులన్నీ అమ్మఆదర్శపాఠశాలల కమిటీ సభ్యలకే బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు . ప్రభుత్వపాఠశాల ల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులద్వారా ఉత్తమమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు . తల్లులకే పిల్లల చదువు కొరకు ఎక్కువగా ఆలోచిస్తారని అన్నారు , పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవులు పెట్టి బడికి డుమ్మాలు కొడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని అన్నారు.పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని అన్నారు. పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు. సదాశివపేట మండలంలో 45 పాఠశాలలో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ , ఉపాధ్యాయుల సమయపాలన పాటిస్తున్నారా, లేదా పరిశీలించే బాధ్యత అమ్మఆదర్సా పాఠశాల కమిటీ సభ్యుల దేనని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాంకుమార్ , తహసీల్దార్ సరస్వతి , సి ఏం ఓ వెంకటేశం , ఏ పి ఓ ,ఎ పి ఏం లు , అమ్మఆదర్సా పాఠశాల కమిటీచెర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు





# సర్వసభ్య సమావేశంలో...

# పాల్గొన్న ఎమ్మెల్యే





మొదటిపేజీ తరువాయి...

ప్రతి రికార్డు ను నా దగ్గరికి తీసుకురావాలని దాన్ని పరిశీలించిన తరువాత మాట్లాడుతనాని అన్నారు మా ముఖ్యమంత్రి గారు కరెంట్ సమస్య లేదని అంటుంటే ఇక్కడ మాత్రం కరెంట్ కట్లు బాగా అవుతున్నాయి దీని వల్ల మా ప్రభుత్వానికి మరియు నాకు చెడ్డ పేరు ఒస్తుందాని దాన్ని మీరు కచ్చితంగా దానిపై దృష్టి పెట్టాలని మళ్ళీ రిపీట్ కావొద్దని ఆదేశించారు గత ప్రభుత్వంలో నా నియోజకవర్గానికి డబ్బులు ఉండగా కూడా ఎందుకు ఒక్క పని చేయలేదని బైఫరికేషన్ ఎందుకు చేయలేదని అన్నారు ఇప్పుడు ఆ రిపోర్ట్స్ ఇవ్వండి నేను ప్రత్యేకంగా తీసుకుని వెళ్తానని అన్నారు ఇక పై ఎలాంటి సమస్య రావద్దని అన్నారు విద్య శాఖ ప్రతి స్కూల్ ని వెరిఫై చేసి ఖాళీలు మరియు రిక్విర్మెంట్ ఎక్కడ ఉంటే అవసరం ఉన్న స్కూళ్లలో మనం టీచర్ల కొరత లేకుండా చూద్దాం అని అన్నారు నా ప్రథమ లక్ష్యం విద్య అని అన్నారు గత ప్రభుత్వంలో పుస్తకాలు యూనిఫామ్ లు చాలా లెట్ గా వస్తుండేనాని కానీ మా ప్రభుత్వం వచ్చాక అడ్వాన్స్ గా వచ్చాయని అది మా ప్రభుత్వ విధానానికి నిదర్శనం అని అన్నారు మధ్యన భోజనం పై కూడా దృష్టి పెట్టాలని మెనూ ని సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని అన్నారుఆర్ డబ్ల్యూ బి శాఖ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా చేయాలని కొన్ని పాఠశాలలు మన ఊరు మన బడి కారణంగా కొన్ని పాఠశాలలకు రాలేదని అన్నారు నేను రాకముందు గత ఎమ్మెల్యే నిధులు లేకుండానే పనుల ప్రతిపధన పంపడం జరిగింది దాని వల్ల పనులు చేసినవాలు చాలా ఇబ్బంది పడ్డారు అన్ని సక్రమంగా జరగాలని అన్నారు

ఆర్ డబ్ల్యూ యెస్ మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎక్కడ లీకేజీ ఉన్న దాన్ని తొందరగా రిపేర్ చేయాలని అన్నారు గ్రామాల్లో ట్యాంక్ లను చెక్ చేస్తూ ఉండాలని ఆదేశించారు రెవెన్యూ శాఖ నా దృష్టికి సర్వే సమస్యలు చాలా వచ్చాయి అని అడ్డగోలుగా వసూళ్లకు తెగబడ్డారని అన్నారు ఈ సమస్య పై తక్షణమే దృష్టి పెట్టాలని అన్నారు

6 జీ సమస్యలు చాలా పెండింగ్ ఉన్నాయి ఎంత త్వరగా అయితే అంత త్వరగా పూర్తి చేయలని అన్నారు కుల మరియు ఆదాయం ప్రతి సర్టిఫికెట్ లు చాలా డిలే చేస్తున్నారని ప్రతి దానికీ ఒక రేట్ నడుస్తానందని రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు ఐకేపీ మిల్లెట్ యూనిట్ మొన్నే మొదలు పెట్టారు తరువాత అది నడుస్తుందో లేదో అని అన్నారు నేను ఆ మార్గం లో పోయిన ప్రతి సారి అది మూసివేసే ఉంటుంది

మొదటగా ప్రజల్లో మిల్లెట్స్ ఫుడ్ గురించి అవగాహమా కల్పించాలని అన్నారు

వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్ కూడా నిరూపాయొగంగా ఉందని దానికి ఎమ్ కావాలో ఎమ్ చేయాలో నా దృష్టి కి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సాల్వ్ చేద్దాం అని అన్నారు ఆరోగ్య శాఖ ఇప్పుడు వర్షాకాలం మొదలు అవుతుంది కాబట్టి చాలా వరకు వైరల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని సిబ్బంది సిద్ధంగా ఉండాలని అన్నారు కార్యక్రమంలో వారి వెంట ఎంపీపీ చాందీ బాయ్ చౌహన్ జడ్పీటీసీ లక్ష్మి బాయి ఎండీఓ ఎమ్ ఆర్ ఓ యెస్ ఐ ఎంపీటీసీ లు అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులు,ప్రజావాణి

## దరఖాస్తుల పరిశీలన వేగవంతం గా పరిష్కరించాలి

### అధికారులకు ఆదేశాలు : ఆర్డీవో, తహసీల్దార్ లతో టెలి కాన్ఫరెన్స్

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పెండింగ్ ధరణి దరఖాస్తులు , ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం గా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు .ఆర్ డి ఓ లు , తహసీల్దార్ లతో మంగళవారం సాయంత్రం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధరఖాస్తుల పరిశీలన పై రెవెన్యూ అధికారులతో మాట్లాడారు . ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను , ధరణి పోర్టల్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ధరణి లోని ఒక్కొక్క మాడ్యుల్స్ లలో వున్నా డాటా ఎంట్రీ రోజువారీ టార్గెట్ ప్రకారమం పూర్తి చేయాలనీ ఆదేశించారు . ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్ కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చాల బాధ్యతతోపాటు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధరణి దరఖాస్తులను అందుబాటులో ఉన్న రికార్డుల ద్వారా పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గానికి మండలా పరిదిలోని ఎంపీటీసీ ల పధివి కాలం ముగియడం తో వారిని ప్రధానంగా సన్మానించిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ 5 ఏళ్ళు మీ సేవలు అభినందనీయం అని మీరు ఇలాగే ప్రజల్లో ఉండి గ్రామ అభివృద్ధిలో భాగంగా ఉండలాని అన్నారు వలతో పాటు ఎంపీపీ ని జడ్పీటీసీ ని మరియు మండల స్థాయి అధికారులకు మరియు ఎంపీడీఓ సిబ్బంది ని కూడా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ చాంది బాయి జడ్పీటీసీ లక్ష్మి బాయి ఎంపీటీసీ లు అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు






## సదాశివపేట మండలంలో బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మండలంలోని వివిధ శాఖల అధికారులు సదాశివపేట మండలంలోని కోనాపూర్ మరియు పిఎస్ఎంఎల్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరిగింది. గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ గారికి గ్రామానికి సంబంధించిన సమస్యలను మరియు పాఠశాలకు సంబంధించిన సమస్యలను విన్నవించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామ మరియు పాఠశాలల యొక్క సమస్యలను తొందర్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# బ్లాక్ లో పత్తి విత్తనాలు అమ్ముతున్న డీలర్ల పైన చర్యలు తీసుకోవాలి

## సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మునిపల్లి మండలాలలో బ్లాక్ మార్కెట్లో పత్తి విత్తనాలు అమ్ముతున్నారని రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న డీలర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. రైతుల యొక్క అవకాశాన్ని తీసుకొని పత్తి దిగుబడి ఎక్కువ వచ్చే విత్తనాలను మార్కెట్లో ఉన్న డీలర్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారు గత సంవత్సరం ఆద్య, రేవంతు, పత్తి విత్తనాలు వేయడం వలన ఎక్కువ పత్తి దిగుబడి రావడం వలన ఇప్పుడు రైతులు అలాంటి విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. కానీ మార్కెట్లో డీలర్ అందరూ కుమ్మక్కై ఆ విత్తనాలను బ్లాక్ లో అమ్ముతున్నారు ప్రభుత్వం ద్వారా 850 రూపాయలు ఉంటే బ్లాక్ లో రూపాయలు రెండు వేల నుండి 2500 రూపాయల వరకు అమ్ముతున్నారు అన్నారు. డీలర్ వాళ్ళ స్వలాభం కోసం రైతులను మోసం చేస్తున్న పరిస్థితి సదాశివపేటలో ఉంది. ఇంత పేద రైతుల దగ్గర నుంచి డీలర్లు దోచుకుంటున్న వ్యవసాయ అధికారులు మాత్రం చూచిచూడునట్టు విహరించడం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయ అధికారులు నిఘా ప్రతి డీలర్ షాప్ పైన ఉండాలన్నారు. ప్రతి డీలర్ షాపు ,గోదాములు కూడా వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. బ్లాక్ మార్కెట్లో విత్తనాలు అమ్ముతున్న డీలర్ పైన నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఘన సన్మానం

## -ఢిల్లీలోని మంత్రి నివాసంలో కిషన్ రెడ్డిని సన్మానించిన నెమలికొండ వేణుమాధవ్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కేంద్ర భూగర్భ, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం రాత్రి న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెమలికొండ వేణుమాధవ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి రెండోసారి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా కిషన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించడం గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. బిజెపి అధిష్టానం కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డికి క్యాబినెట్ హోదా కల్పించడం సామాన్య కార్యకర్తకు ఇచ్చిన గౌరవం అన్నారు. సామాన్య కార్యకర్తకు సైతం ఉన్నత పదవులు కట్టబెట్టడం బిజెపిలోనే సాధ్యపడుతుందన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన కిషన్ రెడ్డిది మచ్చలేని నాయకత్వమని వేణుమాధవ్ కొనియాడారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని వేణుమాధవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణలో బలమైన శక్తిగా బిజెపి ఆవిర్భవిస్తుందని మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి : ఎంపిటిసి కృష్ణ



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నిజాంపేట్ మండల్ రామ్ రెడ్డి పేట్ గ్రామానికి చెందిన ఎంపిటిసి కృష్ణ మంగళవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి అంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు.

# వీధి కుక్కల సమస్యను పరిష్కరించండి మహాప్రభో

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెరుగుతున్న కుక్కలతో రోడ్లపైకి రావాలంటే జనాలు జంకుతున్నారు.గత కొన్ని రోజుల కింద గాంధీనగర్, బీరప్ప బస్తి, బాలాజీ నగర్, చర్చి బస్తి,పోచమ్మ బస్తీలలో వీధి కుక్కలు పలువురు పెద్దలు చిన్నలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. వీధి కుక్కలను కట్టడి చేయడంలో మున్సిపల్ అధికారులు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికుల వాపోతున్నారు. ప్రతి గల్లీలో నిరంతరం వీధి కుక్కలు సంచరిస్తున్నాయని పాదచారులు వాహనదారులు రోడ్లపై వెళుతుంటే అమాంతం మీద పడి దాడి చేస్తున్నాయని, రాత్రి వేళల్లో సైతం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సంచరించాల్సి పరిస్థితులు నెలకొన్నాయంటున్నారు. వీధి కుక్కల నియంత్రణ బాధ్యత అధికారులపై ఉందని తక్షణమే మున్సిపాలిటీలోని వీధి కుక్కలను వేరే చోటికి తరలించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వాసులు కోరుతున్నారు.





# ఐటిఐ ప్రవేశానికి అభ్యర్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లా విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా ఆగస్టు 2024-2025 విద్యా సంవత్సరమునకు లభ్యమగు ట్రేడ్ లకు ప్రభుత్వ ఐటిఐ లలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్,ట్నార్,మిషినిస్టు మెకానిక్ మోటర్ వెహికల్, వైర్ మెన్, డ్రాఫ్ట్ మెన్ సివిల్ ఎలక్ట్రానిక్ మెకానిక్, కోపా,స్టేన్ గ్రాఫి, డిజైన్, టెక్నాలజీ, వెల్డర్, మెకానిక్ డిజిల్ ట్రేడ్ లలో ప్రవేశం పోందగోరు అభ్యర్థిని, అభ్యర్థులు వివిధ ట్రేడ్ లలో ప్రవేశం కోరుటకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుచేసుకోనుటకు http://iti.telangana.gov.in ని సందర్శించి వెబ్ ఆప్షన్స్ నామోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నారు. 10 వ తరగతి/8 వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థిని అభ్యర్థులు అందరూ ఐటిఐ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి తేదీ:-01-08-2024 నాటికి 14 సం,,లు నిండిన వారు అర్హులు ఆపై ఏ వయసు వారైనా దరఖాస్తునకు అర్హులే. అడ్మిషన్ ప్రయోజనాల కోసం ట్రైనిలు తప్పనిసరిగా ప్రత్యేకమైన మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడి, ఆధార్ కార్డ్ చిరునామాను కలిగి ఉండాలి ప్రతి ట్రైని వారి రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు లింక్ చేయబడిన వినియోగదారు ఖాతాను సేకరిస్తారు. నమోదిత మొబైల్ నెంబర్ ఈమెయిల్ చిరునామా కోర్స్ వ్యవధిలో ఏ విధముగాను సవర్ణలు అనుమతించబడవు. ట్రైని వెరిఫికేషన్ కోసం ట్రైనిలు రిజిస్టర్ మొబైల్ నంబర్ ను మాత్రమే ఉపయోగించాలి వేరొక మొబైల్ నెంబర్ ని ఉపయోగించడం వల్ల ఐటిఐ విద్యార్థిని అడ్మిషన్ తిరస్కరణ గురికి దారితీస్తుంది. ఈ కేవైసీ కోసం ఇతరుల ఆధార్ నంబర్లను ఉపయోగించకూడదు. ముందుగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వాటిని పైన చూచించిన వెబ్ సైట్ లో అప్లోడ్ చేసుకోవలసి ఉంటుంది ఆసక్తి అర్హత గల విద్యార్థిని విద్యార్థులు వెబ్ సైట్ నందు తమరు దరఖాస్తు చేసుకోవాల్సిందిగ. కె. రాజేశ్వర్ రావు,ప్రిన్సిపాల్, కన్వీనర్ ఐటిఐ సంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపినారు.

# టిబి వ్యాధి నిర్ధారణకు జనాభా ఎక్కువగా ఉన్న ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి : అధికారులకు ఆదేశాలు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ;. టిబి వ్యాధి నిర్ధారణకు జనాభా ఎక్కువగా ఉన్న ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశమందిరం లో జిల్లా టి బి కంట్రోల్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టిబి వ్యాధి నిర్ధారణకు జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి మెడికల్ క్యాంపు నిర్వహించాలని, నోటిఫికేషన్ పెంచడానికి జిల్లాలో ముఖ్యంగా వలునరెబుల్ పాపులేషన్ ఉన్న ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని అన్నారు . హైడెన్సిటి ఇండస్ట్రీయల్ ప్రాంతాలల్లో రెగ్యులర్ గా టిబి స్క్రీనింగ్ మెడికల్ క్యాంప్స్ కండక్ట్ చేయాలని , ప్రవేట్ ఆసుపత్రులనుండి ఏ ఒక్క టిబి కేసు మిస్ కాకుండా గుర్తించాలని అన్నారు .సెల్ఫ్ హెల్ప్ మహిళా గ్రూపుల సమావేశంలో టిబి వ్యాధి ని గూర్చి రెగ్యులర్ గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు . టీబి పేషెంట్స్ కు ఇబ్బంది లేకుండా టీబి మందులు ఆశా వర్కర్స్ ద్వారా టీబి పేషంట్స్ ఇంటి వద్దకే పంపే ఏర్పాటుచేయాలని ఆదేశించారు . ఎన్జీవో సంస్థలు రెగ్యులర్ గా ఎక్సరే క్యాంప్స్ నిర్వహించాలని , ప్రైవేట్ హాస్పిటల్ నుండి టీబి అనుమనీతుల సాంపిల్స్ టెస్టింగ్ డి ఏం సి లకు తరలించాలి అని ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డా' జి.గాయత్రి దేవి, డి సి హెచ్ ఓ డా 'సంగారెడ్డి, డి టి సి ఓ డా' జి. రాజేశ్వరి, డి ఐ ఓ డా' శశాంక్ దేష్పాండే, మెడికల్ కాలేజ్ హాస్పిటల్ సూపర్డెంట్ డా' అనిల్ కుమార్, గవర్నమెంట్ ప్రైవేట్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్, ఐఎంఏ మంజీర ప్రెసిడెంట్, డా' ఉష కిరణ్, ఐ ఏ పి ప్రెసిడెంట్, డా' చక్రపాణి డిప్యూటీ, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి డి ఆర్ డి ఏ ,ఏ పి డి , ఐ ఆర్ సి ఎస్ చైర్ పర్సన్ వనజ రెడ్డి, టిబి అలెర్ట్ ఎన్జీవో సభ్యులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# భర్త ఆచూకీ తెలపాలంటూ భార్య ఆందోళన

▸▸ లారీ పని కోసం తీసుకెళ్లి భర్తను మాయం చేశారు.
▸▸ లారీ ఓనర్ ఇంటి ఎదుట భార్య పిల్లలు కుటుంబ సభ్యులతో బైఠాయింపు.



మద్దూర్/మేజర్ న్యూస్ : లారీ పని కోసం అని చెప్పి తన భర్తను తీసుకెళ్లి మాయం చేశారని ఆరోపిస్తూ ఓ మహిళ తన పిల్లలు బంధువులతో కలిసి లారీ ఓనర్ ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటన మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మర్మాముల గ్రామానికి చెందిన లారీ ఓనర్ బత్తిని కనకయ్య మే3వ తేదీన గ్రామంలోని యాటెల్లి శ్రీకాంత్ ను అదే గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ నూకల పూర్ణచందర్ రెడ్డి తో పాటు తమిళనాడు నానీకల్ జంక్షన్ లో లారీ లోడ్ దించి రావాలని ఇరువురిని లారీపై పంపించాడు. అయితే మే 7వ తేదీన గ్రామానికి పూర్ణచందర్ రెడ్డి ఒక్కడే తిరిగి రావడం జరిగింది. ఈనెల 8వ తేదీన యాటెల్లి శ్రీకాంత్ భార్య కవిత పూర్ణచందర్ రెడ్డి ఇంటికి వెళ్లి నీతో కలిసి వెళ్లిన తన భర్త ఎక్కడున్నాడని ప్రశ్నించింది. దీంతో నీ భర్త నా వద్ద 200 రూపాయలు తీసుకొని ఎక్కడికో వెళ్ళాడని పూర్ణచందర్ రెడ్డి చెప్పాడు. ఆందోళనకు గురైన కవిత తన బంధువులతో కలిసి తమిళనాడుకు వెళ్లి అక్కడ పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయగా అక్కడి పోలీసులు శ్రీకాంత్ మిస్సింగ్ అయినట్లు పోస్టర్లు అంటించారు. తమిళనాడు అంతా వెతికిన భర్త ఆచూకీ దొరకకపోవడంతో ఆమె తిరిగి గ్రామానికి చేరుకొని మే 15న మద్దూర్ పోలీసులకు తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. అయితే ఇక్కడి పోలీసులు తొలుత ఫిర్యాదు తీసుకోకపోగా మా పరిధిలోకి రాదని దాటవేశారని రెండు రోజుల తర్వాత కేసు నమోదు చేశారని శ్రీకాంత్ భార్య కవిత వాపోయింది. అయినప్పటికీ శ్రీకాంత్ జాడ తెలవకపోవడంతో మంగళవారం కవిత తన ఇద్దరు కొడుకులు బంధువులతో కలిసి మర్మాములలో లారీ ఓనర్ బత్తిని కనకయ్య ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగింది. తన భర్త జాడ తెలిపే వరకు తన ఆందోళన విరమించేది లేదని హామీ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టింది. భర్త ఆచూకీ తెల్పకపోతే ఇక్కడ తన పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంటానని కవిత హెచ్చరించింది. ఈ క్రమంలో లారీ ఓనర్ కనకయ్య శ్రీకాంత్ భార్య కవిత బంధువుల మధ్య కొంత ఘర్షణ చోటు చేసుకోగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పి వారిని చేర్యాల సిఐ శ్రీను వద్దకు తీసుకెళ్లారు.

# హెచ్ఎంలకు యూనిఫామ్స్ అందజేత



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యూనిఫామ్లను హెచ్ఎంలకు మండల నోడల్ అధికారి వెంకటేశం, ఐకెపి ఏపియం గోపాల్లు అందజేశారు. మంగళవారం స్థానిక ఐకెపి కార్యాలయం వద్ద ఆయా సంఘాలు తయారు చేసిన విద్యార్థుల యూనిఫామ్లు హెచ్ఎంలకు అందించారు. బుధవారం నుండి ప్రారంభం కానున్న పాఠశాలల సందర్భంగా విద్యార్థులకు మహిళా సంఘాలు కుట్టిన యూనిఫామ్లు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఫౌజియాబేగం, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సంపత్, సీఏలు తదితరులున్నారు.

# బడిబాటపై అవగాహన ర్యాలీ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దశంకరంపేటలో తహశీల్దార్ గ్రేస్బాయి అధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, పాఠశాలలో మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశం, ఇంఛార్జి ఎంపీఓ వెంకటరాములు, హెచ్ఎంలు రామచంద్రాచారి, మారుతి, విఠల్తో పాటు రామక్రిష్ణాగౌడ్, సిద్దిరాములు, సుధీర్, చంద్రశేఖర్. అంగన్వాడీ టీచర్లు సరళ, స్వరూప తదితరులున్నారు.

# బద్దూర్ వెంకటేశ్వర్ రెడ్డి కే మా మద్దతు

-బెజ్జంకి మండలం రెడ్డి జేఏసీ నాయకులు
-రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవి బద్దూర్ వెంకటేశ్వర్ కి ఇవ్వాలని విజ్ఞప్తి ..



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్రంలో రెడ్డి సంఘాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి బలోపేతం చేసిన వ్యక్తి గత 23 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ రెడ్డిల అభ్యున్నతికి కృషి చేసిన బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని బెజ్జంకి మండల రెడ్డి జేఏసీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బద్దూరి వెంకటేశ్వర రెడ్డికి మా సంపూర్ణ మద్దతని ప్రకటించారు.జిల్లా రెడ్డి జేఏసీ ఉపాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,మండల జేఏసీ యూత్ అధ్యక్షుడు మిట్టపల్లి చెన్నారెడ్డి,జిల్లా జేఏసీ నాయకులు పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,ఒంటెల సంపత్ రెడ్డి,జంగిటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ బి. ఈ , బి. టెక్ ప్రోగ్రామ్లలో అకడమిక్ ఎక్సలెన్స్‌లో దరఖాస్తుల ఆహ్వానం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్శిటీ) తన బీఈ/బీటెక్ అడ్మిషన్స్ 2024 కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. జే. ఈ . ఈ. మెయిన్ 2024 యొక్క ఆల్ ఇండియా ర్యాంక్ మరియు గ్రేడ్ 12 పి .సి.ఎం మెరిట్లను పరిగణనలోకి తీసుకుని అడ్మిషన్లు ఇవ్వబడతాయి. లాటరల్ ఎంట్రీ అడ్మిషన్లు డిప్లొమా హోల్డర్లు 10వ తరగతి తర్వాత మూడేళ్ల వ్యవధితో లేదా గ్రేడ్ 12వ తరగతి తర్వాత రెండేళ్ల డిప్లొమాతో కనీసం 60% (/ కోసం 55%) పొందగలరు. ఈ సంస్థ వివిధ శాఖలలో 3,000 కంటే ఎక్కువ సీట్లను అందిస్తుంది. ఆరు దశాబ్దాలకు పైగా పరిశోధనా నైపుణ్యంతో మరియు భారతదేశంలోని ప్రధాన ఇంజనీరింగ్ సంస్థలలో (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్) 20వ స్థానంలో ఉంది, టి. ఐ . ఈ.టి అనేది ఇంజనీరింగ్కు ప్రధాన మరియు ఇష్టపడే గమ్యస్థానం. అకడమిక్ ఎక్సలెన్స్ కోరుకునే ఆశావాదులు. టి.ఐ.ఈ.టి అకడమిక్ వ్యత్యాసానికి బలమైన అంకితభావాన్ని కలిగి ఉంది, అర్హత ఉన్న విద్యార్థులకు మెరిట్ మరియు మీన్స్ స్కాలర్షిప్ల ద్వారా గణనీయమైన మద్దతును అందిస్తోంది. గత సంవత్సరం, ఈ మద్దతు కంటే ఎక్కువ మొత్తంలో అనువదించబడింది, ఉన్నత విద్య కలలను అభ్యసిస్తున్న వ్యక్తులకు మరింత సాధికారతను అందించింది. అంతేకాకుండా, ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ వంటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పార్టనర్ యూనివర్శిటీలకు విద్యార్థులు సజావుగా మారడానికి అవకాశాన్ని అందిస్తుంది. , యూనివర్శిటీ ఆఫ్ క్వీన్స్లాండ్, వర్జీనియా టెక్, టెల్-అవివ్ యూనివర్శిటీ మరియు యూనివర్శిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్. థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్, ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ యొక్క పరివర్తన స్వభావాన్ని ఎత్తిచూపారు మరియు మన చుట్టూ ఉన్న ఎప్పటికప్పుడు మారుతున్న, డైనమిక్ ప్రపంచానికి అనుగుణంగా ఉండే కీలక పాత్రను నొక్కి చెప్పారు. విద్య అనేది తనను తాను తెలుసుకోవడం, మేధో నమ్రతను సాధించడం మరియు చివరికి అకడమిక్ ఎక్సలెన్స్ ప్రయాణంలో ప్రవేశించడం ద్వారా జీవితానికి సన్నద్ధత అని అర్థం చేసుకోవడానికి అతను విద్యార్థులను ప్రోత్సహిస్తాడు.

## డా. సాయి సుధాను అభినందించిన ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్ఫ్యూషన్ మెడిసిన్ డిపార్టుమెంట్‌లో సీనియర్ రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డా. సాయి సుధా ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలోని జై పీ ఆసుపత్రిలో జరిగిన “నేషన్ ఇమ్యూనోహెమాటోలోజీ వెట్ వర్క్ షాప్ అండ్ కాన్ఫరెన్స్‌లో “బీట్ ద ఏగ్జామ్ ఇమ్యూనోహెమాటోలాజీ సీరిస్-3లో వర్క్ షాప్‌లో నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో డా. సాయి సుధా తన ప్రతిభను కనబర్చి, మొదటి బహుమతిని సాధించడమేగాక,వైవా పోటీలోకూడ మూడవ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా డా. సాయి సుధాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ డా. సాయి సుధా నోయిడాలో జరిగిన వర్క్ షాప్‌లో క్విజ్,వైవా కార్యక్రమంలో పాల్గొని తన ప్రతిభను చాటిచెప్పి,



మొదటి,మూడవ బహుమతులు అందుకుని,ఉస్మానియా ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను నిలబెట్టడం ఎంతో ప్రశంసనీయమన్నారు.

## గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు



సిటీ బ్యూరో,వేజర్ న్యూస్ః గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను తరచుగా బెదిరింపు కాల్స్ చేయడమేగాక, అతన్ని,కుటు ంబాన్ని ఖతం చేస్తామంటూ బెదిరిస్తున్న ఓ నిందితుడిని మంగళవారం నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి, అతడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... .చాంద్రాయణ్‌గు ట్టలోని ఫూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ యాసీన్ (40),దుబాయ్‌నుంచి తరచుగా ఏమ్మెల్యే రాజాసింగ్‌కు ఫోన్‌కాల్‌చేసి,దుర్భాషలాడడమేగాక, బెదిరిస్తున్నాడు. వి.ఓ.ఐ.పి. కాలింగ్ ఆప్లికేషన్‌ను ఉపయోగించి,యాధృచ్చిక నెంబర్లనుంచి బెదిరింపు కాల్స్ చేస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. అసెంబ్లీ ఏన్నికలలోపు ఏమ్మెల్యేను,అతని కుటుంబ సభ్యులందరిని చంపుతామంటూ బెదిరింపు కాల్స్ రావడంతో,ఏమ్మెల్యే టి. రాజాసింగ్ లిఖిత పూర్వకంగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. తనను, తన కుటుంబ సభ్యులను చంపుతామని,యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యానాథ్‌నుకూడ చంపేందుకు తగిన ప్లాన్ చేసినట్లు ,అసెంబ్లీ సాధారణ ఏన్నికల్లోపు తనను చంపుతామంటూ సెల్‌ఫోన్ 9664800063233 అనే నెంబర్‌ద్వారా బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఏమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌కు వస్తున్న బెదిరింపు కాల్స్ డేటాను పూర్తిగా సేకరించి వచ్చిన బెదిరింపు కాల్ నెం.ఐ.ఎం.ఈ.ఐ. నెం.8693290591 01611,ఐ.ఎం.ఈ.ఐ.2 నెం.8693290591 01603తోపాటు మొబైల్ నెం. 966546836395 ఉన్న సిమ్‌కార్డుతో ఒక వివో మొబైల్‌ద్వారా బెదిరిస్తున్నట్లు పోలీసు విచారణలో తేలిందని డి.సి.పి. పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్ చేసిన నిందితుడు సౌదీ అరెబియాలో నివసిస్తున్నట్లు,గుర్తించి, తమ పోలీసులు ప్రత్యేకంగా అతన్ని భారతదేశానికి రప్పించేందుకు నిందితుడిమీద లుక్ ఆవుట్ నోటీస్ సర్క్యూలర్‌ను జారీ చేసి,భారతదేశానికి రప్పించేందుకు తమవంతు పోలీసులు పూర్తి కృషి చేయడం జరిగిందన్నారు. మంగళవారం నిందితుడు శంషాబాద్‌లోని ఏయిర్ పోర్టులో దిగినపుడు,సి.సి.ఎస్. పోలీసులు అతన్ని అరెస్టుచేసి, కోర్టులో హాజరుపరచడం జరిగిందని సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని,విచారణను శరవేగంగా ధర్యాప్తును చేపట్టి,ఏమ్మెల్యే రాజాసింగ్‌కు తర చుగా దుబాయ్‌నుంచి బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన సోషల్ మీడియా యూనిట్ సైబర్ క్రైమ్ ఏ.సి.పి. చాంద్ బాషా, ఏ.సి.పి. ఆర్.జి. శివ మారుతిల పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కె. సైదులు నేతృత్వంలో ఎస్.ఐ. ప్రవీణ్‌రెడ్డి, పి.సి. ఎల్. తిరుమలేష్, బి. మణికంఠలు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రికి అంబులెన్స్‌ను వితరణ చేసిన మిధాని లిమిటెడ్ సంస్థ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రికి మిధాని లిమిటెడ్ సంస్థ అడ్వాన్స్‌డ్ కార్డిక్ లైఫ్ సపోర్ట్ (ఏ.సి.ఎల్ .ఎస్.)తో కూడిన ప్రత్యేక అంబులెన్స్‌ను మంగళవారం సి.ఎస్.ఆర్. చొరవతో మిధాని లిమిటెడ్ అనే సంస్థవారు ప్రత్యేకంగా రూపొందించిన అంబులెన్స్‌ను వితరణ చేసి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్‌కు అందజేశారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లా డుతూ ఈ అంబులెన్స్‌లో ప్రాణాలను కాపాడేందుకు కావల్సిన వైద్య పరికరాలన్ని ఇందులో అందుబాటులో ఉంటాయని, ప్రధానంగా ఆక్సిజన్, వెంటి లేటర్, డెఫిబ్రిల్లటర్,మానిటర్ తదితర అత్యవసర వైద్య పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరికరాలు ఉండడంతో, అత్యవసరంగా గుండె వ్యా.దితో బాధపడుతున్న రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలను అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిమీద,రోగులపట్ల ఎంతో మమకారం, మానవత్వాన్ని చాటిచెప్పిన మిధాని లిమిటెడ్ సంస్థకు తమ ఆసుపత్రి తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు.

# సాజెల్



ఎన్ వీ సాజెల్ రెండో తరగతి చదువుతుంది.వయస్సు ఆరేళ్లు.సాయికుమార్ శామిలి పేరెంట్స్.రవీంద్ర భారతిలో సాజెల్ సంప్రదాయ డాన్స్ తో అలరించింది.డాన్స్ టీచర్ నవ్య. **:ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్**

## 200మందికి మహానంది పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్‌అసోసియేషన్ ఫౌండర్ బుర్రాశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మహానంది అవార్డులను ప్రదానం చేసారు సుమారు 200మందికి ఈ పురస్కారాలను అందించారు. డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బండ ప్రకాశ్(శాసన మండలి ఉపసభాపతి),హీరో సుమన్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. వివిధ మ్యారేజీ బ్యూరోలో విజయవంతమైన ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాలను ప్రదానం చేసారు. భాగ్యలక్ష్మి గంగపుత్ర, పూస శివతేజ,చంద్రవతి, వెంకటస్వామి,ప్రమోద్,స్వప్న,మంజులాగౌడ్, సదానందం సునితాచారి, రవీంద్ర, రాజేశ్ గంగపుత్ర,జానకీబాయి తదితరులు పాల్గొన్నారు., **–ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## 'కావ్యసుధ'కు వట్టికోట ఆళ్వారు స్వామి పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఆర్.హరిశంకర్ కలం పేరు కావ్యసుధ. తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగవిరమణ పొందారు. భాగ్యనగర సాహితీసమితి ప్రధానకార్యదర్శిగా సేవలు అందించారు. తీర్థయాత్రలు, దేవాలయాల ప్రశస్తిపై వీరు నిరంతరం రచనలు చేస్తున్నారు.ఇది కావ్యసుధ ప్రత్యేకత.వట్టికోట ఆళ్వారు స్వామి పురస్కారాన్ని కామన్‌డయాస్ సంస్థనుండి వీరు అందుకోబోతున్నారు.వివిధ సాహితీ కళాసంస్థలనుంచి ఎన్నో బహుతులను పొందారు.పరహితం అభిమతంగా గతం కంటే వర్తమానమే చరిత్ర అని కావ్యసుధ విశ్వశిస్తారు.సాహితీశిరోమణి,ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్ తదితర బిరుదలను ఆయన పొందారు.

# నివాళి

గణేష్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బట్ట మల్లికార్జునరావు(64) అకాల మృతిపై కవి బాలగంగాధరయ్య, కాలనీ వాసులు నివాళులు అర్పించారు.తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మానవతావాది మల్లికార్జునరావు అని వారు మల్లికార్జునరావు సేవలను గుర్తుచేసుకున్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



కేంద్ర హోమర్ శాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ ని ఢిల్లీ లో ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గౌతమ్ రావు, జుబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, కే.గంగరాజు, తాత రవి తదితరులు. **మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

# రక్త దానం - మహాదానం

- భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం • కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించే రక్తదానం
- తలసీమియా వ్యాధిగ్రస్తులకు చేయూత • ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చు.
- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం. • (జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం )

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు అని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదాలలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయంలో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు.

**ఎందుకు రక్త దానం చేయాలి..?** రక్తానికి మరొక ప్రత్యామ్నాయం లేదు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం ఉంది. మనం ఒక్కసారి రక్తం ఇస్తే అది ముగ్గురికి ఉపయోగ పడుతుంది. ముగ్గురికి ఎలా ఉపయోగ పడుతుంది అని సందేహం వస్తుందా..? మనం దానం చేసిన రక్తాన్ని 3 రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా మరియు ప్లేట్లెట్స్ ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు.

**రక్తదానం వల్ల కలిగే లాభాలు:** 1. రక్తదానం చేసేవారికి తమ సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం దొరుకుతుంది

2. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబందించిన రోగాలు వచ్చే అవకాశం తగ్గుతుంది. ఎందుకంటే తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉంటుంది. 3. రక్తదానం కేన్సర్ రోగం బారిన పడే అవకాశాల్ని తగ్గిస్తుంది. 4. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబందించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమను తాము ఆరోగ్యవంతునిగా ఉంచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం దొరుకుతుంది. 5. రక్తదానం చేయడం వల్ల మన శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దింతో బరువు పెరిగే ప్రమాదం నుంచి మనం తప్పించుకోవచ్చు. రక్తదానం చేసే ప్రక్రియ... రక్తదానం చేస్తే ఎలాంటి వ్యాధులు సంభవించవు. రక్తదానం చేయడం ద్వారా నీరసం, అలసట ఉండవు. ప్రతి మానవుడి శరీరంలో 5 నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుంది. ప్రతిసారి 250 మిల్లీ లీటర్ల రక్తం దానం చేయవచ్చు. శరీరంలో గల మొత్తం రక్తంలో నుంచి 8 శాతం రక్తమే దానం చేయబడుతుంది. ఈ రక్తాన్ని శరీరంలోని నిలువల నుంచి తిరిగి సమకూర్చుకుంటుంది. రక్తదానం చేయడానికి 5 నుంచి 7 నిముషాల సమయం పడుతుంది. రక్తం తీసుకునే సమయంలో ఎలాంటి నొప్పి ఉండదు. రక్తదానం చేసిన తర్వాత కనీసం 10 నిమిషాలపాటు విశ్రాంతి తీసుకొని, ఆ తర్వాత సాధారణ పనులు చేసుకోగలుగుతారు. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల నుంచి 76 గంటల లోపు రక్త ప్రసరణ పూర్తిస్థాయికి చేరుకుంటుంది. ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒకసారి చొప్పున నాలుగుసార్లు రక్తదానం చేయవచ్చు. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సున్న స్త్రీ, పురుషులందరూ రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేయాలనుకునేవారి శరీరవు బరువు కనీసం 45 కిలోగ్రాములు ఉండాలి. రక్తదానం చేయాలనుకునే వారిలో (హెచ్.బి) కనీసం 12.5 గ్రాములు గా ఉండాలి. రక్తపోటు సాధారణ స్థితిలో అంటే 120/80 ఉండాలి. మన శరీరంలో దాదాపు 5 వేల లీటర్ల రక్తం ఉంటుంది. రక్తదానం కేవలం 350 మిల్లీలీటర్ల రక్తమే తీసుకుంటారు. మూడు నెలలకు ఒకసారి నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చు. 1930లో ఈ అంశంలో కార్లాండ్ నోబుల్ పురస్కారం కూడా లభించింది. డాక్టర్ కార్ల్ ల్యాండ్ స్టినేర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. శరీరంలో రక్తం ఉండాల్సిన పరిమాణం కంటే తక్కువగా ఉన్నా ప్రమాదమే. భారతదేశ జనాభాలో ఒక శాతం వారికి రక్తం అవసరం ఉండగా, ప్రస్తుతానికి దేశంలో వివిధ సంస్థలు సేకరిస్తున్న రక్తం 0.8 శాతం మాత్రమే అందుబాటులో ఉంటుందని సమాచారం. విధివంచితులు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ రోజుల్లో రక్త దానం చేస్తామని ముందుకొచ్చేవారి సంఖ్య తగ్గుతోంది. జనాభాలో నూరింట అయిదుగురు మాత్రమే రక్త దానం చేస్తామని



ముందుకి వస్తున్నారు. ఇలా సరఫరా ఒక పక్క తగ్గిపోతూ ఉంటే మరొక పక్క నుండి వృాఎద్ధుల జనాభా పెరుగుతోంది. రక్త దానం పుచ్చుకునే వారిలో ఎక్కవ భాగం వయ్సు మళ్ళిన వారే.కనుక రక్తానికి ఎద్దడి రోజులు వస్తున్నాయి.

**సేకరించిన రక్తాన్ని ఏం చేస్తారు...** ఆసుపత్రుల లో, వివిధ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం గడ్డ కట్టకుండా దానిలో యాంటికోయాగ్యూలెంట్ ద్రవాలను కలపబడతాయి. ఆ రక్తాన్ని ఇతరులకు ఎక్కించినవుడు దాని ద్వారా వ్యాధులు ఏవైనా సంక్రమించే ప్రమాదం ఉందేమో తెలుసుకోవడానికి అవసరమైన పరీక్షలను చేపట్టడం జరుగుతుంది. రక్తాన్ని 30 నుంచి 35 రోజులపాటు నిలువ చేసే అవకాశం ఉంటుంది. ఎర్ర రక్తకణాల ప్లేట్లెట్స్ ఇతర భాగాలుగా నిలువ చేస్తారు. సేకరించిన రక్తాన్ని ముందుగా తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఎక్కించేందుకు ఉపయోగిస్తారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు 21 రోజులకు ఒకసారి రక్తం అవసరం ఉంటుంది.

సేకరించిన రక్తాన్ని 5 రోజుల్లోపు ఈ వ్యాధిగ్రస్తులకు ఎక్కించాల్సి ఉంటుంది. . ప్రతిరోజు పలు వైద్యశాలల్లో 20 నుంచి 35 మంది వరకు తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి జరుగుతుంది. సేకరించిన రక్తం జీవితకాలం 35 రోజులు, అంతలోపే తప్పనిసరిగా వాడుకోవాలి. సేకరించిన రక్తాన్ని బ్లడ్ స్టోరేజీ కేంద్రాలు, బ్లడ్బ్యాంకులలో భద్రపరచడం జరుగుతుంది. 20 రోజులు దాటిన తర్వాత ఈ రక్తాన్ని హైదరాబాద్లోని గాంధీ దవాఖాన, మెటర్నిటీ హాస్పిటల్కు పంపిస్తారు.

**రక్తంలో ఏముంటాయి? ..** రక్తంలో ఎర్ర రక్తకణాలు 40 నుంచి 45 శాతం వరకు ఉంటుండగా తెల్లరక్త కణాలు వ్యాధులు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంటాయి. రక్తంలో ద్రవ రూపంగా ఉండేది ప్లాస్మా, ప్లాస్మా 55 నుంచి 65 శాతం వరకు రక్తంలో ఉంటుంది. దీనిలో 92 శాతం నీరు, 7 శాతం ప్రొటీల్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. రక్తం నుంచి వేరుచేసిన తర్వాత దీన్ని ఘనీభవించి ఒక సంవత్సరకాలం పాటు నిలువ ఉంచవచ్చు. ప్లేట్లెట్స్కు ఏ రంగు ఉండదు. వీటి పరిమాణం తగ్గితే రక్తస్రవం ఆపడం కష్టమని చెప్పవచ్చు. రక్తంలో గడ్డకట్టించే స్వభావం క్రయోప్రెసిఫిటెడ్ ఉంటుంది. రక్తం గడ్డకట్టని వ్యాధి ఉన్న వారికి వీటిని ఎక్కిస్తారు.

**ఏ పరిస్థితులలో చేయకూడదు..?** గర్భవతిగా ఉన్న సమయంలోనే, పసిపిల్లలకు పాలిస్తున్న కాలంలో నూ రక్తదానం చేయవద్దు. పెద్దాపరేషన్ చేయించుకున్న ఆరునెలల వరకు, చిన్నచిన్న శస్త్ర చికిత్సలు అయితే మూడు నెలల వరకు రక్తదానం చేయవద్దు. పచ్చకామెర్లకు చికిత్స చేయించుకున్న తర్వాత ఒక సంవత్సరం కాలం లోపు రక్తదానం చేయకపోవడం మంచిది. లైంగిక వ్యాధులు/హెచ్ఐవీ వ్యాధులకు గురైనవారు రక్తదానం చేయకూడదు. రుతు సమయంలో స్త్రీ లు రక్తదానం చేయవద్దు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తదానం చేయకపోడం మంచింది. స్టెరాయిడ్లు, హార్మోన్లకు సంబంధించిన ఔషధాలు వాడే సమయంలోనూ, మత్తు మందులు వాడేవారు, ఎక్కువ మంది స్త్రీ /పురుషులతో సంబంధాలు కలిగిన వారు రక్తదానం చేయవద్దు. తప్పనిసరి పరిస్థితుల్లో రక్తదానం చేయడం లేక ప్రలోభాలకు లోనై రక్తదానం చేయడం మంచి పద్ధతి కాదు. దానివలన ఒక్కోసారి సురక్షితమైన రక్తం లభించకపోవచ్చు. మనస్ఫూర్తిగా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిజాయితీగా పరోపకారార్థం చేసే రక్తదానమే స్వచ్ఛంద రక్తదానం.

**రక్తదాతలకు ప్రోత్సాహం ;** రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, నిత్యం రక్తదానం చేసిన వారికీ ప్రభుత్వం తో పాటు పలు సేవ సంస్థలు అవార్డులు అందజేస్తున్నాయి. ఇలాంటి గుర్తింపు ద్వారా మరింతమంది రక్తదానం కి ఉత్సాహం చూపుతున్నారు.

సామాజిక మాధ్యమాల్లో ప్రచారంరక్త దానం పై నేడు సామాజిక మాధ్యమాల్లో విస్తుత ప్రచారం సాగుతుంది. అనేక మంది బ్లడ్ డోనార్స్ గ్రూప్స్ రూపొందించి అవసరమయ్యే వారికి సకాలం లో రక్తం అందించడానికి ఎన్నో గ్రూపులు సంస్థలు కృాఎషి చేస్తున్నాయి. ఎవ్వరి రక్తం కావాలో వాట్సాప్ లో సందేశం పంపితే క్షణాల్లో గ్రూప్స్ లోకి వెళ్లడం తో రక్తదాతలు రక్త అవసరమైన వారిని సంప్రదించి హాస్పిటల్స్కు,బ్లోడ్ బ్యాంక్స్ కు వెళ్లడం జరుగుతుంది. కొన్ని వేళా మంది ప్రాణాలు సామాజిక మాధ్యమాల ప్రచారం తో కాపాడటం జరిగిందింతే వీటి ప్రభావం ఎంతో అంచనా వేయగలం.



**59 పర్యాయాలు రక్తదానం చేసిన సామాజిక వేత్త పుట్టా రామకృాష్ణ**

**రక్తదాత రామకృాఎష్ణ సేవలు అభినందనీయం ...** ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు అని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదా లలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయం లో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కోవలోకే వస్తారు సీడప్ లో పనిచేస్తున్న సామాజిక కార్యకర్త పుట్టా రామకృాఎష్ణ. ప్రపంచ రక్తదాతల వారోత్సవాలు పురస్కరించుకొని రక్తదాత పుట్టా రామకృాఎష్ణ గురించి తెలుసుకోవాల్సిన అవసరం వుంది. అనకాపల్లి జిల్లా మాడుగుల కు చెందిన రామకృాఎష్ణ గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృాఎద్ధి సంస్థ లో పని చేస్తూ తీరిక వేళల్లో తెలుగు రాష్ట్రాలలో రక్తదానం పై అవగాహన కల్పిస్తున్నారు. సామాజిక వేత్త పుట్టా రామకృాఎష్ణ ఇప్పటివరకు 59 సార్లు రక్తదానం చేయడం ద్వారా పలువురి మన్ననలను పొందుతూ, యువతకు ఆదర్శప్రాయమవుతున్నారు. రక్తాన్ని సేకరించడంతోపాటు తాను ముందుండి రక్తదానం చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు. రక్తదానం అంటే ఒక పిచ్చి అనుకోవాలి. రక్తదానం చెయ్యడమే కాకుండా ఎందరిచేతో రక్తదానం చేయించడం జరిగింది. రక్తదానం గత 26 ఏళ్లగా చేస్తున్నప్పటికీ ఉదోగారిత్యా హైదరాబాద్ వెళ్లిన తర్వాత 18 ఏళ్లగా చేస్తున్న రక్తదానం మాత్రం 59 సార్లు చేసినట్టుగా తెలుస్తుంది. రామకృాఎష్ణ ఎక్కువగా యువత తో మొదటిసారిగా రక్తదానం చేయించడానికే ప్రోత్సహిస్తారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చెయ్యడం పరిపాటిగా పేర్కోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో రామకృాఎష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో అప్పటి హోమ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సినీ ప్రముఖులు హాజరైన సందర్భలున్నాయి. రామకృాఎష్ణ సేవలకు అలహాబాద్ అప్పటి చీఫ్ జస్టిస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అంబటి లక్ష్మణ రావు మెచ్చుకొని రెడ్ క్రాస్ లో వివిధ బాధ్యతలు అప్పగించారు. తీరికి వేళల్లో యువతకు, కళాశాల విద్యార్థులకు రక్తదానం పై, సామాజిక భాధ్యతగాపై అవగాహనా కల్పిస్తూ మొదటి సారి రక్తదానం చేసేటట్టు ప్రోత్సాహం ఇచ్చేవారు. రక్తదానం కోసం సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పిస్తూ దాతల సహకారం తో ఇప్పటికి సుమారు 1400 మందికి పైగా కొత్తవారిని ప్రోత్సహించి రక్తదానం చేయించడం జరిగింది. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటలలో చికిత్స పొందుతున్నవారికి ఏడాది కి సుమారు 400 నుండి 600 మందితో నేరుగా హాస్పిటల్ కు వెళ్లి రక్తం ఇప్పించడం జరుగుతుంది. రామకృాఎష్ణ పిలువు కు దాతలు కూడా సకాలం లో రక్తాన్ని అందిస్తున్నారు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరమని, రక్తదానం ద్వారా కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించి నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నట్టు రామకృాఎష్ణ తెలిపారు.ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చని తెలిపారు. తాను ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తానని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం పై అవగాహన కు ఇప్పటివరకు మూడు సార్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గవర్నర్ల చేతులమీదుగా ఉత్తమ మోటివేటర్ గా, ఉత్తమ సేవ అవార్డు తో పాటు రెండు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పతాకం రామకృాఎష్ణ అందుకున్నారు. రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్న వాళ్ళు ఎవ్వరైనా ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని ఇటీవల సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసారు.

సూర్య

బుధవారం 12
జూన్ 2024

# స్మార్ట్ అగ్రికల్చర్‌తో బహు ప్రయోజనాలు



రాయపోల్, మేజర్ న్యూస్: వ్యవసారంగములో పోడు వ్యవసాయం మొదలుకొని సేంద్రీయ వ్యవసాయం వరకు చూసాం. అలాగే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చిన ఆధునిక టెక్నాలజీతో పాటు రసాయనిక ఎరువులు, పురుగుల మందులను వ్యవసాయంలో వాడే విధానాన్ని చూసాం. ఆహార కొరతను అధిగమించేందుకు హరిత విప్లవాన్ని తెచ్చుకుని ఉత్పత్తులను పెంచుకున్నాం. అయితే పంట దిగుబడిని పెంచుకున్నామే కానీ భూ సారాన్ని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకునే విషయాన్ని మర్చిపోయాం. ఒకవేళ గుర్తున్నా తాత్కాలిక ప్రయోజనాల కోసం ...వ్యాపార లక్ష్యంతో భూసారాన్ని కాపాడుకునే విషయాన్ని మనం పాటించడం లేదు. ఈ క్రమంలో ఒకవైపు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సుస్థిర వ్యవసాయ రంగం దిశగా పయనిస్తూనే మరోవైపు వ్యవసాయ రంగంలో వేస్టేజిని అరికట్టాడానికి నేడు నూతన పద్ధతులతో చిన్న చిన్న యంత్రాలతో... పరికరాలతో... కొత్త టెక్నాలజీలతో స్మార్ట్ అగ్రికల్చర్ అనే భావన ముందుకు వచ్చింది. ఈ స్మార్ట్ అగ్రికల్చర్ తో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతోపాటు పంట దిగుబడిలను పెంచడం, శ్రమను తగ్గించుకోవడం, వృధాను అరికట్టడం మొదలైన బహుళ ప్రయోజనాలతో స్మార్ట్ అగ్రికల్చర్ కొనసాగుతున్నది. స్మార్ట్ అగ్రికల్చర్ విధానాన్ని అనుసరిస్తున్న వారు నేడు చాలా అతి కొద్ది మంది మాత్రమే అయితే రైతులందరినీ స్మార్ట్ అగ్రికల్చర్ దిశగా ముందుకు తీసుకురావాలన్నదే పర్యావరణ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ సంస్థలు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కోరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్మార్ట్ అగ్రికల్చర్ గురించి ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ నుంచి సీనియర్ రీసర్చ్ ఫెల్లో కత్తెరసాల శ్రీనివాస్ చేసిన తన పరిశోధన ద్వారా వివరించి చెప్తున్నారు. ఈ స్మార్ట్ అగ్రికల్చర్ లో సెన్సారింగ్, ఫీల్డ్ మానిటరింగ్, అర్లి డిసీజు డిటెక్షన్, ఆటోమేటెడ్ మిషనరీ ఫర్ ఎఫిషియన్ట్ హార్వెస్టింగ్, ట్రాకింగ్ సిస్టం ఫర్ ఇంప్రూవింగ్ లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ మొదలైన అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. చిన్న కమతాలు ఉన్న సన్నా ...చిన్నకారు రైతులు మొదలుకొని పెద్ద కమతాలు ఉన్న రైతులు కూడా స్మార్ట్ అగ్రికల్చర్ విధానాన్ని పాటించవచ్చును. సెన్సార్లను ఉపయోగించుకొని సెన్సార్రింగ్ చేయడము అనేది ఒక ప్రక్రియ సెన్సార్లు అనగా ఒక రకమైనటువంటి పరికరాలు అనగా సాయిల్ మాయిశ్చర్ పరికరాలు సాగుభూమిలో తేమ ఎంత ఉంది, ఎసిడిటీ , అల్కనిటీ గురించి పూర్తి వివరాలు సెన్సార్ల ద్వారా మనకు తెలుస్తాయి. సెన్సార్లలో ఎలక్ట్రో మాగ్నెటిక్ సెంటర్ సెన్సార్లు, మెకానికల్ సెన్సార్లు, ఇంటిలిజెంట్ సెన్సార్లు ఉంటాయి. ఇవన్నీ కూడా గాలి ఉష్ణోగ్రతను, తేమశాతాన్ని, వెలుతురు శాతాన్ని, కార్బన్డయాక్సైడ్ లెవెల్స్ , పశువుల హెల్త్ ను కూడా, పంటలకు తెగుళ్లు, పురుగులు ఎక్కడ.... ఎక్కడ పట్టాయో కూడా సెన్సార్లు తెలియజేస్తాయి. రైతులకు శ్రమను తగ్గిస్తూ వ్యవసాయ ఉత్పత్తిలో లాభాలను చూపెడుతూ మరోవైపు సేంద్రీయ వ్యవసాయాన్ని కొనసాగించేలా స్మార్ట్ వ్యవసాయం ఉపకరిస్తుంది. వాతావరణ ప్రభావంతో పాటు విత్తనాలను ఏ సమయంలో వేయాలి, ఏ సమయంలో పంట కలుపును తీయాలి, ఏ సమయంలో మందు కొట్టాలి అనే విషయాలపై సెన్సార్లు అనే పరికరాలు రైతులకు అవగాహన కల్పిస్తాయి. ఈ స్మార్ట్ అగ్రికల్చర్ అనే విధానాన్ని పాటించడానికి చిన్న రైతుల పై ప్రభుత్వం కేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో చిన్న రైతులు ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టి సెన్సార్లను ఉపయోగించుకొని దాదాపు ఐదారు సంవత్సరాలు వ్యవసాయం చేయవచ్చును. ఉదాహరణకు ఒక ఐదు ఎకరాల రైతు తన చేనుకు మందు కొట్టడానికి డ్రోన్ అనే దాన్ని ఉపయోగించుకున్నప్పుడు మొదటిగా లక్ష నుంచి 1,50,000 ఖర్చు వస్తుంది. సుమారు 5 లీటర్ల వరకు కెమికల్ ను ఉపయోగించుకునే అవకాశం ఉన్న డ్రోన్ తో ఒకే ఒక్క వ్యక్తి ఒకచోట కూర్చుని ఐదు ఎకరాల విస్తీర్ణం ఉన్న పంటలపై క్రిమిసంహారక మందులను చల్లే అవకాశం ఉన్నది. డ్రోన్ కాకుండా మనుషులను ఉపయోగిస్తే నాలుగు రోజుల సమయాన్ని తీసుకోవడమే కాకుండా ఆరు ఏడు వేల రూపాయల ఖర్చును లేబర్ పై పెట్టాల్సి వస్తుంది. ఒక పంట పూర్తి అయ్యేసరికి సుమారు మూడుసార్లు క్రిమిసంహారక మందులను చల్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఒక్క పంట కోసమే 5 ఎకరాల భూమిలో సుమారు 20వేల రూపాయలను ఒక్క సీజన్లోనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది ఒక వ్యయ ప్రయాసలతో కూడినటువంటి పని. అదే డ్రోన్ విధానాన్ని ఉపయోగించుకున్నప్పుడు ఎలాంటి మనుషుల అవసరం లేకుండానే ఒకే ఒక్క వ్యక్తి ఆపరేట్ చేస్తూ ఒక్కరోజులోనే ఐదు ఎకరాల పంట భూమిలో క్రిమిసంహారక మందులను పిచికారి చేయవచ్చును. ఈ డ్రోన్ అనే పరికరం సుమారు పది సంవత్సరాల వరకు పని చేస్తుంది. అనగా 10 సంవత్సరాలకు ఏటా రెండు పంటలు గనుక తీసుకుంటే సుమారు మూడు నుంచి నాలుగు లక్షల రూపాయల వ్యయాన్ని క్రిమిసంహారక మందులు చల్లడానికి ఉపయోగించే లేబర్ కు వెచ్చించాల్సి ఉంటుంది. కానీ డ్రోన్ విధానాన్ని ఉపయోగించడం వల్ల లేబర్ లేకుండానే ఎక్కువ రోజులు సమయం తీసుకోకుండానే, లేబర్ తీసుకురావడానికి కష్టపడకుండానే ఒక్కరోజులోనే క్రిమిసంహారక మందులను చల్లవచ్చు. పెట్టుబడి విషయంలో చూసిన శ్రమ విషయంలో చూసిన, సమయం విషయంలో చూసిన డ్రోన్ అనే మిషన్ ద్వారా రసాయనిక మందులను, సేంద్రీయ ఎరువులను చల్లడం అనే పద్ధతి చాలా సులువైనదిగా తక్కువ వ్యయంతో కూడుకున్నది గా మనకు కనిపిస్తోంది.

కరెంటు మోటారు ,నీళ్లు : రైతులు తమ పంట భూముల్లో నీళ్లను సరఫరా చేయడానికి సాధారణంగా సాగు భూమి వద్దకే వెళ్లి మోటార్ ఆన్ చేసి.. ఆఫ్ చేయాల్సిన అవసరం ఉంటుంది. స్మార్ట్ అప్లికేషన్ ను ఉపయోగించి రైతులు తమ సెల్ ఫోన్ ద్వారానే అగ్రికల్చర్ మోటార్ ను ఆన్ చేయవచ్చును అలాగే నీళ్లు ఏ మడిలోకి వెళుతున్నాయని చూడవచ్చును పంట భూమికి నీళ్లు సరిపోయిన తర్వాత ఇదే మొబైల్ ఫోన్ ద్వారా పంపుసెట్లు ఆఫ్ చేయవచ్చును. దీనినే రియల్ టైం మానిటరింగ్ మెథడ్ అంటారు.

### స్మార్ట్ వ్యవసాయంలో సవాళ్లు

1. స్మార్ట్ వ్యవసాయంపై మొదట రైతులకు అవగాహన కల్పించాలి
2. స్మార్ట్ వ్యవసాయానికి అవసరమైన ఉపకరణాలను సెన్సార్లను కొనుగోలు చేయడానికి సబ్సిడీలను ప్రభుత్వమే అందించాలి . బ్యాంకుల నుంచి రుణ సదుపాయాన్ని కూడా కల్పించి వాయిదా పద్ధతిలో చెల్లించేలా అవకాశం కల్పించాలి.
3. స్మార్ట్ వ్యవసాయ ఉపకరణాలను ఎలా వాడాలి అని అంశంపై రైతులకు శిక్షణ శిబిరాలను కూడా నిర్వహించాల్సి ఉంటుంది.
4. స్మార్ట్ వ్యవసాయ ఉపకరణాలను వాడేందుకు అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్ సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.
5. స్మార్ట్ వ్యవసాయము చేస్తున్న రైతుల దాటాను ప్రైవసీ గానే ఉండాలి ఇతరులు తత్కరించకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు ప్రభుత్వం కూడా తగిన చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది.
6. స్మార్ట్ వ్యవసాయ సాగు విధానంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ఇందుకోసం మీడియాను, స్వచ్ఛంద సంస్థలను, రైతు సంఘాలను ఉపయోగించుకోవాలి.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా చదువును ఆపొద్దు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పల్లె నిద్ర లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలంలోని జాక్కపల్లి గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం రాత్రి గ్రామ ప్రజలతో మమేకమై మాట్లాడారు.తదనంతరం పల్లె నిద్ర కు ఉపక్రమించరు.నేడు మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు గ్రామంలోని ప్రతి వాడ వాడలో తిరుగుతూ ప్రతి ఒక్క ఇంటికి వెళ్ళారు. ప్రతి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను పలకరించారు. కుటుంబంలో ఉన్న పిల్లల గురించి ఆరా తీశారు . కుటుంబంలో ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారి వయసెంత, ఎక్కడ చదువుతున్నారు అని తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న 250 కుటుంబాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆయన వెంట అధికారులు ప్రజలతో మమేకమై మాట్లాడారు. గ్రామంలో ఉన్న వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చిన కుటుంబాన్ని సైతం ఆయన వివరాలు సేకరించారు. పిల్లలతో ఎలా చదువుతున్నారు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలన్నారు.పిల్లలు పాఠశాలకు రోజు వెళ్ళాలని , బడి మానేసి బయట ఉండొద్దన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదుర్కొని చందువును కొనసాగించాలని ,వివిధ పోటీ పరీక్షలు, ప్రయత్నాలు చేయాలన్నారు. అంగన్వాడి పిల్లలు ప్రైమరీ పాఠశాలల్లో , ప్రైమరీ స్కూల్ పిల్లలు హై స్కూల్ లలో , హై స్కూల్ పిల్లలు ఇంటర్ కళాశాలల్లో,ఇంటర్ చదువుతున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో చేరాలని, డిగ్రీ అయిపోయిన వారు, ఉన్నత చదువులు చదువుతూ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు స్ఫూర్తినింపారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అన్ని వసతులు కల్పించామని విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం,టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, నాణ్యమైన భోజనం,తో పాటు అనుభవం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారని ,గత సం; పదవ తరగతి లో మంచి మార్కులతో 17 మంది పిల్లలు 10/10 మార్కులు అమ్మాయిలు సాధించడం జిల్లాకు గర్వకారణం అన్నారు.చదువు విషయంలో ఆడ – మగ తేడాలు చూపొద్దని, అందరినీ సమానంగా చూడాలన్నారు. బడిబాట కార్యక్రమం జూన్ 20 వరకు కొనసాగుతుందని జిల్లాలో ఉన్న పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని, తమ పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో మొత్తం 200 మంది పైగా ప్రత్యేక అధికారులు సోమవారం రాత్రి పల్లె నిద్ర చేసి, మంగళవారం ఉదయం బడిబాట కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి,నర్సాపూర్ తహసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో మధులత, ఎంఈఓ బుచ్చయ్య నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో పునః ప్రతిష్టించిన సుభాష్ చంద్ర బోస్ విగ్రహన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అవిష్కరించారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,జిల్లాధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పులి కృష్ణ,యువజన మండలాధ్యక్షుడు మంకాల ప్రవీన్,మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

